


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

శుక్రవారం 29 ఆగస్టు 2025 - పేజీలు 8




### ఉపాధి హామీ పథకంలో

# పెద్ద ఎత్తున అవినీతి

**రికవరీకి ఆదేశాలు జారీ చేసిన అధికారులు**

**17 గ్రామాల్లో అవినీతి జరిగినట్లు గుర్తించిన తనిఖీ బృందం**

**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం పెదనందిపాడు మండలంలో 17 గ్రామాల్లో గతేడాది ఉపాధి హామీ పథకం పనులు రూ. 4. 4 కోట్లతో సిసి రోడ్లు నిర్మాణం జరిగింది. సామాజిక పిం పింఛన్లు పలు అభివృద్ధి పనులు పై తనిఖీలు చేపట్టారు దీనిపై ఐదు రోజులుగా సోషల్ ఆడిట్ బృందం సర్వే నిర్వహించారు ఈ సర్వేలో రూ. 4,91,251 లు అవినీతి జరిగినట్లు తేల్చారు. పనులు చేయకుండా చేసినట్లు హాజరు వేయటం కాలవలు పూడిక తీయకుండా తీశానని తనిఖీ బృందం నివేదిక సమర్పించారు దీనిపై ఉన్నతాధికారులు ఎంపీడీవోకు ఆదేశాలు జారీ చేశారు అలా చేసిన వారిపై రికవరీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలా రికవరీ కానీ పక్షంలో శాఖ పరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందని అధికారులు తెలిపారు.

### శ్మశాన వాటికల పనులు

# రెండు నెలల్లో పూర్తవ్వాలి

**గుంటూరు, మేజర్ న్యూస్ :** "గుంటూరు తూర్పు నియోజకవర్గం లో రెండు శ్మశాన వాటికల అభివృద్ధి గురించి ఎనిమిది నెలలుగా అడుగుతూనే ఉన్నాం. కేవలం 40% మాత్రమే పనులు పూర్తయ్యాయి ఇవి అసంపూర్తిగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శ్మశాన వాటికలను రెండు నెలల్లో పూర్తి చేయాలి" అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. గురువారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ గుంటూరు నగరాభివృద్ధి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, కనీస మౌలిక వసతుల కల్పన, అధికారుల ఉదాసీనత, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంపై తన గళం వినిపించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని ఏటుకూరు రోడ్డులో హిందూ శ్మశాన వాటికతోపాటు మరో శ్మశాన వాటిక పనులు ప్రారంభించిన ఇప్పటి వరకు పూర్తి చేయలేదని తెలిపారు. సదరు మిగతా 3వ పేజీలో





## గుంటూరు జెడ్పీ ప్రాంగణంలో ఏసీబీ దాడులు

**30 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ ఐపీవో ముత్తి శ్రీనివాసరావు**

**గుంటూరు జిల్లా :** మేజర్ న్యూస్: పట్టణంలోని జడ్పీ ప్రాంగణంతోపాటు పలు ప్రాంతాలలో ఏకకాలంలో ఎసిబి అధికారులు దాడుల నిర్వహించారు. జిల్లా పరిషత్‌లోని పరిశ్రమల శాఖలో ఐపీవోగా మిగతా 3వ పేజీలో

## రెండు వాహనాలను పట్టుకున్న విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

రాష్ట్ర విజిలెన్సు డి.జి.హరీష్ గుప్తా ఆదేశాల మేరకు, గుంటూరు రీజనల్ విజిలెన్సు %డ% ఎన్ఫోర్స్మెంట్ అధికారి డి. సూర్య శ్రావణ్ కుమార్ పర్యవేక్షణలో బుధవారం పలు ఎరువుల షాపుల్లో తనిఖీలు జరిగాయి. పల్నాడు జిల్లాలో గుంటూరు విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ బృందం, దాచేపల్లి పోలీసులు, వ్యవసాయ అధికారి సంయుక్తంగా యూరియా అక్రమ రవాణా నియంత్రణ చర్యలలో భాగంగా ఆకస్మిక తనికీలు. నిర్వహించారు. తనిఖిలలో భాగంగా పల్నాడు జిల్లాలోని దాచేపల్లి మండలములోని పొందుగల చెక్ పోస్ట్ వద్ద వాహనములు తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో 165 సంచులు (7.425 మెట్రిక్ టన్నులు), విలువ రూ. 43,972.50 యూరియా అక్రమంగా తరలిస్తున్నట్లు. గుర్తించారు. ఈ యూరియా ని కారంపూడి లోని లినీరజ లక్ష్మీ వెంకట సత్యనారాయణ కమర్షియల్ కార్పొరేషన్ లో కొనుగోలు చేస్తున్నట్లు ఉంది. అక్కడ కొనుగోలు చేసి, స్థానిక రైతులు పేరుతో నకిలీ బిల్లులు పెట్టి తెలంగాణ రాష్ట్రానికి తరలిస్తున్న రెండు వాహనాల్లో తరలిస్తున్నారు. ఈ వాహనాలను అదుపులోకి తీసుకున్నారు. ఇది చట్టం ముల్లంగానే కింద వస్తుందని అధికారులు చెప్పారు. దీంతో నిత్య అవసరాలైన యూరియాను అక్రమంగా తరలిస్తూ, కృత్రిమ కొరత సృష్టిస్తున్న, రైతులను, ప్రభుత్వాన్నిమోసం చేస్తున్న సకినాల సురేష్, బొలగనా సుధీర్, యూరియా కొనుగోలుకు సహకరించిన నంద్యాల నాగరాజు, నీరజ లక్ష్మీ వెంకట సత్యనారాయణ కమర్షియల్ కార్పొరేషన్ యజమాని ఆతుకూరి నరసింహారావులపై క్రిమినల్ కేసు నమోదు చేశారు. దీనిపై దాచేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అక్రమంగా మిగతా 3వ పేజీలో



# ఎస్సీ కాంప్లెక్స్‌కు నీటి వసతి కల్పించండి



**గుంటూరు నగర ప్రతినిధి :** గుంటూరు తూర్పు నియోజకవర్గం పరిధిలోని ప్రధాన కూడలి వద్ద ఎమ్మెల్యే కార్యాలయంకు కూత వేటు దూరంలో ఉన్న ఎస్సీ కాంప్లెక్స్‌కు మంచి నీటి సదుపాయం లేకపోవడంతో కాంప్లె క్స్‌లో ఉన్న వ్యాపార సముదాయాల నిర్వాహ కులు, కార్యాలయాల నిర్వాహకులు తీవ్ర ఇక్కట్లకు గురి అవుతున్నారు. ఉన్న ఒక్క పబ్లిక్ టాప్ నుంచి మురుగు నీరు వస్తుండడంతో ఆ నీటిని వాడాలంటే భయాందోళన చెందుతు న్నారు. కాంప్లెక్స్‌లో మొత్తం 22 షపులు ఉన్నాయి. షాపులను అద్దెకు తీసుకున్న వారు కాంప్లెక్స్‌లో మంచి నీటి సౌకర్యం లేకపోవడంతో నిత్యం మంచినీటిని కానుగోలు చేయా ల్సిన పరిస్థితి ఏర్పడిందని వ్యాపార నిర్వాహకులు, అద్దెకు ఉన్న వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాంప్లెక్స్ లో ఉంటున్న వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కాంప్లెక్స్ వద్ద నిరూపయోగంగా ఉన్న పబ్లిక్ ట్యాప్ ను తిరిగి పునరుద్ధరించే విధంగా చర్యలు తీసుకొని మంచినీటి దాహార్తిని తీర్చాల్సిందిగా దిగా స్థానికులు ఎమ్మెల్యేను కోరుతున్నారు.

# పర్యావరణ హితంగా మట్టి గణపతిని పూజిద్దాం

**– లోక్ జనశక్తి పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జొన్నలగడ్డ**



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** పర్యావరణ హితంగా మట్టి గణపతితో వినాయక చవితి పండుగను జరుపుకోవాలని లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో పలు వార్డుల్లో మట్టి వినాయక ప్రతిమ, వినాయక వ్రత పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతను తెలియజేసే పండుగే ఈ వినాయక చవితి అని ఆయన చెప్పారు. భగవంతుని స్వరూపాలైన గాలి, నెల, నీరు చెట్టు, ప్రేమ విశిష్టతను చవితి తెలియజేస్తుందన్నారు. గాలి నీరు, పర్యావరణం కలుషితం కాకుండా నెల నుంచి మట్టిని సేకరించి సహజమైన విఘ్నేశ్వరుని ప్రతిమ తయారు చేసి పసుపు, కుంకుమ వివిధ రకాలైన ఆకులతో అలంకరణ చేసి పూజిస్తే అటు పర్యావరణ ఇటు అండగాను ఆస్వాదించిన వారవుతారన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు ఆయన చవితి శుభాకాంక్షలు తెలిపారు. పాత పద్మశాలి పేట, రాజుల కాలనీ, బ్రహ్మం గారి గుడి సెంటర్, కొత్తపేట తదితర ప్రాంతాల్లో మట్టి ప్రతిమలు, వ్రత సంకల్ప పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమం లో నాయకులు కాకరపర్తి సతీష్, పొత్తూరి దుర్గారావు, షేక్. సుభాని, జానీ, కరిముల్లా, జొన్నలగడ్డ సంజయ్ కుమార్, మహంకాళి వెంకట్రావ్, కారుమంచి గంగరాజు పాల్గొన్నారు.

# అనధికార లేఔట్లును రెగ్యులరైజ్ చేయుటపై అవగాహన సమావేశం

**గురజాల మేజర్ న్యూస్ :** గురజాల నగర పంచాయతీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన అనధికార లేఔట్లును రెగ్యులరైజ్ చేయుటపై అవగాహన సమావేశం గురజాల నగర పంచాయతీ కార్యాలయములో జరిగినది నగర పంచాయతీ కమీషనర్ వైవీల్ శివన్నారాయణ రావు మాట్లాడుతూ. గురజాల నగర పంచాయతీ పరిధిలో ఏడూ లేఅవుట్లు గుర్తించినట్లు తెలిపారు జూన్ 30లోగా వేసినా అనధికార లేఔట్ల క్రమబద్ధీ కరణకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. స్కీమ్ లో భాగంగా 14% ఓపెన్ స్పేస్ చార్జెస్‌లో 7% తీసుకోవడం జరుగుతుంది. వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచిం చారు. సదరు సమావేశమునకు నగర పంచాయతీ ఛైర్మన్ బడే జాని ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఇకనుంచి అనుమతి లేని లేఔట్లలో స్థలం కొనుగోలు చేసి ప్రజలు మోసపో రాదన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ మన్నెం ప్రసాదు టౌన్ ప్లానింగ్ సిబ్బంది మరియు ఎల్టిపి మరియు రియల్ ఎస్టేట్ వ్యాపారులు పాల్గొనడం జరిగింది.




# ప్రజలు వ్యాధుల బారిన పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి

**– ఎంపీపీ యలవర్తిపాటి షేక్ జైబున్ బి**

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశం గురువారం మండల పరిషత్ సమావేశ మందిరం లో నిర్వహించారు. మండల పరిషత్ అధ్యక్షురాలు యలవర్తిపాటి షేక్ జైబున్ బి ఈ సమావే శానికి అధ్యక్షత వహించి ప్రసంగించారు. ఈ వర్షాకా లంలో మండల ప్రజలు వ్యాధుల బారిన పడకుండా ఆరో గ్యంగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎం పీ పీ ఆకాంక్షించారు. ప్రజలు కూడా సహకరించాలని పిలుపునిచ్చారు. ఎం పీ డీ వో బండి శ్రీనివాస్ రెడ్డి మాట్లా డుతూ... సమన్వయంతో అన్ని శాఖల అధికారులు పని చేయాలని కోరారు. గౌరవ ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం గ్రామాల్లో పారిశుధ్యాన్ని సక్రమంగా ఉంచేం దుకు స్వర్ణాంధ్ర – స్వచ్ఛంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు పేర్కొన్నారు. వైద్య అధికారి గౌతమి మాట్లాడుతూ... గ్రామాల్లో పారిశుధ్య చర్యలు సక్రమంగా ఉంటే ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా ఉంటారని, సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు అందుకు తగ్గ చర్యలు తీసు



కోవాలని కోరారు. డెంగ్యూ, మలేరియా వ్యాధుల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపుని చ్చారు. ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ భావన మాట్లాడుతూ... వ్యాధులను ఎదుర్కొనేందుకు, ప్రజల్లో అవగాహన కల్పిం చడం కోసం మాన్సూన్ డ్రైవ్ ను చేపట్టినట్టు వెల్లడించారు. ఇంచార్జి డిప్యూటీ ఎంపిడిఓ షేక్ అజీజుర్ రెహమాన్ మాట్లాడుతూ... మండలంలోని 25 గ్రామాల్లో పంచా యతీ కార్యదర్శులు, సర్పంచ్‌ల సహకారంతో ప్రత్యేక పారి శుధ్య కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. ప్రధానం గా సైడ్ కాల్వ ల యందు మురుగు నీరు నిలబడకుండా చూడాలని కోరారు. మండలంలోని 14 గ్రామాల్లో స్వామిత్వ సర్వే జరుగుతున్నట్లు వెల్లడించారు. స్వర్ణపం చాయత్ పోర్టల్ లో ఇక నుండి ఇంటి పన్నులను ఆన్లైన్ లో చెల్లించవచ్చని పేర్కొన్నారు. ఎంఈఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులకు విలువల విద్య అనే పుస్తకాలను సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులకు తొలిసారిగా పరీక్షలకు సంబంధించి అసెస్మెంట్ బుక్స్ సరఫరా చేస్తున్నట్లు, వాటిలో విద్యార్థులకు సంబంధించిన పరీక్షల మార్కుల వివరాలు మొత్తం ఉంటాయని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజనంలో మంచి క్వాలిటీ కలిగిన సన్న బియ్యంను ఉపయోగిస్తున్నట్లు వెల్లడించారు. స్థానిక శాసన సభ్యులు, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ సహకారం తో అన్ని పాఠశాలలకు ఆల్కలైన్ మంచి నీటి ని సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. ప్రాథమిక పాఠశాల విద్యా ర్థులకు ప్రతి నెల మూడవ శనివారం నో బ్యాగ్ డే విధానాన్ని పాటిస్తున్నట్లు చెప్పారు. వివిధ శాఖల అధికారులు, ఎం పీ టీసీలు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు ఈ సమా వేశంలో పాల్గొన్నారు.

# పురుగుమందు డబ్బాలతో విద్యుత్తు సబ్- స్టేషన్ ముందు ధర్నా చేసిన షిఫ్ట్ ఆపరేటర్లు






**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** మండలం, కొమెరపూడి గ్రామంలోని సబ్– స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న షిఫ్ట్ ఆపరేటర్లను నోటీసులు జారీ చేయకుండా విధులకు రావద్దు అంటూ... కొత్తవారిని విధులకు తీసుకుంటూ... మా పొట్ట కొడుతున్నారని సబ్– స్టేషన్ ముందు షిఫ్ట్ ఆపరేటర్లు ధర్నా నిర్వహించారు. మమ్మల్ని విధుల నుండి తప్పిస్తే మాకు చావే శరణు అంటూ పురుగుమందు డబ్బాలతో షిఫ్ట్ ఆపరేటర్లు బోరుమన్నారు. సమాచారం అందు కున్న వైసిపి నాయకులు అక్కడికి చేరుకొని వారికి సంపూర్ణ మద్దతును తెలియజేశారు. ఈ సందర్భంగా సుధీర్ భార్గవ రెడ్డి మాట్లాడుతూ... షిఫ్ట్ ఆపరేటర్లను మార్చవద్దని, ఏపీసిపిడిసిఎల్ వారు ఉత్తర్వులు జారీ చేసి నియోజకవర్గం లో 19 మందిని విధుల నుండి తప్పించారని, చిన్న చిన్న పనులు చేసుకునే షిఫ్ట్ ఆపరేటర్ల పై రెడ్ బుక్ అధికారాన్ని చూపించవద్దని, వారి పొట్ట కొట్టవద్దని కూటమి ప్రభుత్వానికి విన్నవిస్తున్నట్లు పేర్కొన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో సత్తెనపల్లి నియోజకవర్గంలో 34 మందికి షిఫ్ట్ ఆపరేటర్లకు ఉపాధి కల్పించామన్నారు. స్థానిక శాసనసభ్యులు వారికి తెలిసి జరుగుతుందో... తెలియక జరుగుతుందో కానీ వారికి నేను తెలియజేసేది ఏమనగా... చిన్న ఉద్యోగస్తులైన షిఫ్ట్ ఆపరేటర్లను విధులకు తీసుకోవాలని, వీరిలో చింత సుధీర్ అనే వ్యక్తి ఈ సబ్స్టేషన్కు 80 సెంట్లు భూమి కూడా ప్రభుత్వానికి ఉచితంగా ఇచ్చారని తెలియజేస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ షిఫ్ట్ ఆపరేటర్లకు అండగా ఉంటుందని తెలియజేశారు. ఒక్కొక్కరి వద్ద 5 లక్షలు చొప్పున వసూలు చేశారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ గతంలో నేను శాసనసభ్యులుగా ఉన్నప్పుడు ఈ కొమెరపూడి సబ్– స్టేషన్ సెలక్షన్ అయితే ఈ ఊరి వారికే ఇస్తే బాగుంటుందని నలుగురికి ఇచ్చామని, అందులో చింత సుధీర్ అనే వ్యక్తి ఈ సబ్– స్టేషన్ ఉన్న స్థలాన్ని 80 సెంట్లు ప్రభుత్వానికి ఉచితంగా ఇచ్చారని, ఇప్పుడు శాసనసభ్యులు మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ వారి పొట్ట కొడుతున్నార న్నారు. వైసిపి టైములో ఇచ్చినందుకు కూటమి ప్రభుత్వం ముమ్మాటికి వీరిపై కక్ష సాధింపు చేస్తుందని, కొత్తగా నియమించే వారి దగ్గర ఒక్కొక్కరికి 5 లక్షలు చొప్పున 19 మందికి గాను వారి నుంచి 95 లక్షలు వసూలు చేశారని ఆరోపించారు. నాడు నేను ఒక రూపాయి కూడా ఆశించకుండా షిఫ్ట్ ఆపరేటర్లను నియమించామని తెలిపారు. గతంలో టీడీపీ ప్రభుత్వం హయాంలో దివంగత శాసనసభ్యులు కోడెల ప్రసాదరావు ఇచ్చిన షిఫ్ట్ ఆపరేటర్లను నేను తొలగించ లేదని, ఖాళీలు ఉన్నవి మాత్రమే నేను సిఫారసు చేశానని, ఈ విధంగా షిఫ్ట్ ఆపరేటర్ల పోస్టులు శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ లాగా కాంట్రాక్టర్లను పెట్టి అమ్ముకో లేదంటూ వీరికి న్యాయం జరిగే వరకూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని వారికి అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాయ పాటి పురుషోత్తమరావు, నాయకులు కళ్ళం విజయ భాస్కర్ రెడ్డి, లక్కిరెడ్డి భాస్కర్ రెడ్డి, చల్లా శ్రీనివాస్ రెడ్డి, కొరివి అనిల్, పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు పాల్గొన్నారు.

# సంపూర్ణక్రమశిక్షణ సంపూర్ణవిద్య వివిఐటియూ నినాదం

**పెద్ద కాకాని మేజర్ న్యూస్ :** మంచి నడవడికతో ఉంటే విజయం తప్పక వరిస్తుందని వివిఐటియూ విశ్వసిస్తుం దని, క్రమశిక్షణలో కూడిన అధునాతన విద్య, ఉపాధి, నైపుణ్యాలతో పాటుగా విద్యార్థులకు మంచి అనుభూతు లను, జ్ఞాపకాలను వివిఐటి విశ్వవిద్యాలయం అంది స్తుందని యూనివర్శిటీ చాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ అన్నారు. కళాశాలలో నిర్వహించిన 2025–26 విద్యాసం వత్సరము మొదటి ఏడాది విద్యార్థుల తరగతుల ప్రారంభ కార్యక్రమములో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈఏస్ సెట్ 2025 నందు టాప్ ర్యాంకర్లగా నిలిచి, విశ్వ విద్యాలయంలో ప్రవేశం పొందిన విద్యార్థులు జ్యోతిప్రజ్వ లన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భం గా చాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లడుతూ వివిఐటి విశ్వవిద్యాలయంగా ప్రకటించిన వెంటనే విద్యార్థులు తల్లిదండ్రులనుండి అనూహ్యస్పందన లభించిందని, వారి నమ్మకం మాపై మరింత బాధ్యత పెంచిందని అన్నారు. వివిఐటి విశ్వవిద్యాలయం లోకమంతటా ప్రసిద్ధి చెందిమా విద్యార్థులు, మేము వివిఐటియూ విద్యార్థులము అని గర్వంగా చెప్పుకోగలిగేంతవరకూ విశ్రమించమని పేర్కొ న్నారు. విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొ. కొడాలి. రాంబాబు మాట్లడుతూ విశ్వవిద్యాలయంలో మౌలిక




వసతులు సీమన్స్ ఎక్సెలెన్స్, గూగుల్ కోడ్ ల్యాబ్ పూర్తి స్థాయిలో వినియోగించుకోవటం వలన విద్యార్థులు ఉపాధి కల్పనకు అవసరమైన మెరుగైన నైపుణ్యాలను సంపాదించుకోవచ్చని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణా పద్ధతులు అవలంభించేందుకు, వారిలోని విలువలను పెంపొందించేందుకు వివిఐటియూ దోహదపడుతుందని తెలిపారు. వివిఐటియూ రిజిస్ట్రార్ డా. వై. మల్లికార్జున రెడ్డి మాట్టడుతూ మెరుగైన భవిషత్తుకు విద్యార్థుల కృషి కీలకమని వారి కృషికి సరిపడా అన్ని వసతులను వివిఐటి విశ్వవిద్యాలయం అందిస్తుందని తెలిపారు. ప్రతి విద్యార్థిని పరిగణలోనికి తీసుకుని వారి ఉపాధి, ఉన్నత విద్యలకొరకు



ఉపాధికల్పన మరియు శిక్షణ విభాగం పనిచేస్తుందని తెలిపారు. మెరుగైన విద్యను నైపుణ్యంగా మార్చి విలువల కొరకు పనిచేసే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతామని అన్నారు. అడ్మిషన్ డైరెక్టర్ డా. ఉదయ్ కుమార్ మాట్ల డుతూ లక్ష్యాన్ని మొదటి నుంచి నిర్దేశించుకుని, విద్యార్థులు 100 శాతం తరగతులకు హాజరుకావాలని సూచించారు. ఈ విద్యాసంవత్సరం నుండి ప్రారంభించిన అప్పాస్కూల్ ఆఫ్ బిజినెస్ కోర్సులకు మంచి స్పందన లభించిదని అన్నారు. ఈ కార్యక్రమములో వైస్ ఛైర్మన్ వాసిరెడ్డి మహదేవ్. సెక్రటరి సూర్యదేవర బదరిప్రసాద్, అకడమిక్ డీన్ డా. కె. గిరిబాబు, విభాగాధిపతులు విద్యార్థులు మరి యు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మైనారిటీలకు మేలు చేసే అవకాశం

**గుంటూరు, మేజర్ న్యూస్ :** మైనారిటీల జీవితాల్లో వెలుగులు తీసుకొచ్చే గొప్ప అవకాశం సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ రూపంలో వచ్చిందని, దీనికి అందరం కలిసికట్టుగా పని చేద్దామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మైనారిటీ వ్యవహారాల సలహాదారు ఎంఏ షరీఫ్ అన్నారు. బుధవారం గుంటూరులోని తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయానికి ఎంఏ షరీఫ్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనను ఎమ్మెల్యే నసీర్ హృదయపూర్వక స్వాగతం పలికాం. రాష్ట్రంలో మైనారిటీ విద్యార్థుల భవిత, విద్యావకాశాల



మెరుగుదల, ఉర్దూ టీచర్ల నియామకం, కడపలో హజ్ హౌస్ వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ గా

- కలిసికట్టుగా పని చేద్దాం
- ముస్లిం జీవితాల్లో వెలుగులు తీసుకొద్దాం
- ఎమ్మెల్యే నసీర్ ను కలిసిన ప్రభుత్వ మైనారిటీ వ్యవహారాల సలహాదారు ఎంఏ షరీఫ్

నియమితులైన ఎమ్మెల్యే నసీర్ కు ఎంఏ షరీఫ్ అభినందలు తెలియజేస్తూ.. ఈ బాధ్యతల ద్వారా ముస్లిం సంక్షేమం, అభ్యున్నతికి మరింత కృషి చేసే అవకాశం వచ్చిందని, దీనిని సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ముస్లిం మైనారిటీ జీవితాల్లో వెలుగులు తీసుకొచ్చేందుకు అవిశ్రాంతంగా పని చేయాలని ఇరువురు చర్చించారు.

# డ్రూ తింగ్ సర్వేవి పరిశీలించిన జాయింట్ కలెక్టర్

**గుంటూరు, మేజర్ న్యూస్**

మేడికొండూరు మండలం సిరిపురం గ్రామంలో స్వామిత్వ గ్రౌండ్ ట్రూతింగ్ సర్వే జరుగుతున్న తీరును జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.భార్గవ తేజ గురువారం సందర్శించి పరిశీలించారు. గ్రామంలో జరుగుతున్న స్వామిత్వ సర్వే ద్వారా జరిగే ఆన్లైన్ విధానాన్ని తెలుసుకున్నారు. సర్వే మరింత వేగవ ఒతం చేయాలని ఆదేశించారు. గ్రామంలో సర్వే చేస్తున్న సిబ్బంది ద్వారా వివరాలు తెలుసుకున్నారు. మొత్తం 2405



ప్రాపర్టీ పార్సెల్ నెంబర్ ఉండగా సర్వేలో మొత్తం 1290 ప్రాపర్టీ పార్సెల్ నెంబర్ పూర్తి చేసినట్లు సిబ్బంది ఆయనకు వివరించారు. త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు జాయింట్ కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి నాగసాయికుమార్, డివిజనల్ పంచాయతీ అధికారి కె.శ్రీనివాసరావు , జిల్లా సర్వే అధికారులు ఎ.పవన్ కుమార్, మల్లికార్జునరావు, కిశోర్ కుమార్, తహ శీల్దార్ రాఘవరావు, మండల సర్వేయర్ టి.నాగరాజు, డిప్యూటీ ఎంపీడీవో పి. పూర్ణశంకరరావు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్లను తనిఖీ చేసిన కలెక్టర్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు నెలవారి తనిఖిలలో భాగంగా గురువారం ఉదయం గుంటూరు కలక్టరేట్ ఆవరణలోని ఇవియంలు భద్రపరిచిన గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి పరిశీలించారు. సిసిటివి పనితీరు, అగ్నిమాపక పరికరాలను పరిశీలించారు. ఇవియంల భద్రత విషయంలో రాజీపడకుండా అవసరమైన అన్ని భద్రతా చర్యలు పకడ్బందీగా చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశిస్తు ఈ.వి.ఎం గోడౌన్ పరిశీలించినట్లుగా విజిటర్స్ బుక్ లో సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ ఓ షేక్.ఖాజావలి, గుంటూరు ఆర్డీఓ కె.శ్రీనివాస రావు అడిషనల్ ఫైర్ ఆఫీసర్ కృష్ణారెడ్డి, ఆర్ అండ్.బి సివిల్ డి.ఈ.ఈ.ఏ. నాగేశ్వర రావు , ఆర్ అండ్ బి ఎలక్ట్రికల్ ఏ.ఇ.శ్రీరామ మూర్తి , గుంటూరు పశ్చిమ మండల తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎలెక్షన్ సెక్షన్ పర్యవేక్షకులు మల్లేశ్వరి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# కాకుమానులో పలు ఎరువుల షాపుల్లో ఎరువులు సీజ్

గుంటూరు, మేజర్ న్యూస్ : రాష్ట్ర విజిలెన్సు డి.జి. శహరీష్ గుప్తా ఆదేశాల మేరకు గుంటూరు రీజనల్ విజిలెన్సు ఎన్ఫోర్స్మెంట్ అధికారి డి. సూర్య శ్రావణ్ కుమార్ పర్యవేక్షణలో గుంటూరు జిల్లాలో గురువారం ఎరువుల షాపుల్లో ఆకస్మిక తనిఖీలు చేశారు. గుంటూరు జిల్లాలోని కాకుమాను మండలం వల్లూరు లో. ఎరువుల షాపుల్లో తనిఖీలు నిర్వహించారు. గుంటూరు రీజనల్ విజిలెన్సు ఎన్ఫోర్స్మెంట్ అధికారులు స్థానిక వ్యవసాయ అధికారులతో కలసి యూరియా ఎక్కువగా సప్లై అవుతున్న షాప్ లపై తనిఖీ నిర్వహించారు. అక్కడ అందుబాటు లో ఉన్న స్టాక్ వివరాలను పరిశీలించారు. అలాగే ఎక్కడైనా రైతాంగం నుంచి యూరియా ను అధిక ధరలకు అమ్మినట్లుగా పిర్యాదులు ఉన్నా లేదా యూరియా నిల్వ ఉంటే రైతులు అడిగితే ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్థానిక వ్యవసాయ అధికారుల ద్వారా యూరియా అక్రమ నిల్వలు ఉంచి కృత్రిమ డిమాండ్ సృష్టించే వారిపై తగు చర్యల తీసుకోనవలసినదిగా ఆదేశించారు.



తనిఖీచేసిన షాపులలో ఉన్న యూరియా నిల్వలను రైతులకు తెలిసే విధముగా బహిరంగ పరచాలని చెప్పారు. దాడులు నిర్వహించిన షాపుల వివరాలను కూడా వెల్లడించారు. కాకుమాను మండలం వల్లూరు గ్రామంలోని సాయి ట్రేడర్స్, లో తనిఖీలు జరిగాయి.ఈ షాపులో. ఫారమ్స్ లేకుండా వ్యాపారము చేస్తున్నారు అనుమతులు లేని 9.45 మెట్రిక్ టండుల (189 బస్తాలు) ఎరువుల నిల్వలు గుర్తించారు. వీటి విలువ రూ..2,55,150/- దీనిపై షాపు యాజ మాన్యులకు "స్టాప్ సేల్" నోటీసులను ఇచ్చారు. కాకుమానులోని లక్ష్మి ప్రసాద్ ఫెర్టిలైజర్స్, షాపులో కూడా తనిఖీలు చేశారు, షాపు లో కూడా '%ం%' ఫారమ్స్ లేకుండా వ్యాపారం చేస్తున్నట్లు గుర్తించారు. ఈ షాపులో.అనుమతులు లేని 1.05 మెట్రిక్ టన్నుల (21 బస్తాలు) సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ , గ్రోమార్ కంపెనీల ఎరువులను గుర్తించారు. ఈ ఎరువుల విలువ రూ. 12,915/- లు. ఉంటుంది. ఈ ఎరువులను విక్రయించరాదని "స్టాప్ సేల్" నోటీసులను ఇచ్చారు. ఇదే గ్రామంలోని.మహా లక్ష్మి ఏజెన్సీస్, మెయిన్ రోడ్డులో ఉన్న షాప్ నందు తేడాలు లేవని గుర్తించారు. ఈ తనిఖీలలో జిల్లా విజిలెన్స్ ఎన్ఫోర్స్ మెంట్ ఇన్స్పెక్టర్ కె. చంద్ర శేఖర్, వ్యవసాయ అధికారి సిహెచ్. ఆదినారాయణ , స్థానిక వ్యవసాయ అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా వినాయక చవితి పూజలు



**గుంటూరు , మేజర్ న్యూస్ :** కాకుమాను మండలంలోని అన్ని గ్రామాలలో బుధవారం వినాయక చవితి సందర్భంగా గణపతి పూజలు వైభవంగా జరిగినాయి. గణపతికి ఉదయం వేళ, మధ్యాహ్నం వేళ పూజలు, తీర్థ ప్రసాదాల వినియోగం జరిగినాయి మరియు సాయంత్రం వేళ వినాయక కథ, శ్యమంతకమణి కథ భక్తులకు పూజారులు చదవి వినిపించారు రాత్రి వేళ బొమ్మలువద్ద భజనలు, మొదలగు భక్తి కార్యక్రమాలు జరిగినాయి వల్లూరు, లింగంగుంటపాళెం, చినలింగాయపాళెం, కాకుమాను తదితర గ్రామాలలో వినాయకచవితి పూజలు వైభవంగా జరిగినాయి. చినలింగాయపాళెం లైబ్రరీ సెంటర్ నందు సగరయూత్ యువత ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద పూజలు ఘనంగా జరిగాయి. చినలింగాయపాళెం రామాలయం వద్ద ఏర్పాటు చేసిన గణ నాధుని విగ్రహాన్ని గురువారం నిమజ్జనానికి భక్తి శ్రద్ధ లతో కొమ్మమూరు కాలువలో నిమజ్జనం చేశారు.

## పొందుగల చెక్ పోస్టు వద్ద 165 బస్తాల ఎరువులు సీజ్

(మొదటి పేజీ తరువాయి)

యూరియాను తెలంగాణ రాష్ట్రానికి తరలిస్తున్న రెండు వాహనాలను సీజ్ చేసి తదుపరి చర్య కోసం దాచేపల్లి పోలీస్ స్టేషన్లో అప్పగించారు. సీజ్ చేసిన యూరియాను.భద్రత నిమిత్తం వరసిద్ది వినాయక ఫర్టిలైజర్స్ దాచేపల్లి ప్రొప్రైటర్ అక్కినపల్లి నాగలక్ష్మి కి దాచేపల్లి మండల వ్యవసాయ అధికారి అప్పగించారు.ఈ తనిఖీలలో గుంటూరు జిల్లా విజిలెన్స్ ఎన్ఫోర్స్ మెంట్ సిబ్బంది , దాచేపల్లి పోలీసులు, దాచేపల్లి వ్యవసాయ అధికారి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పనిచేస్తున్న శ్రీనివాసరావు ,పరిశ్రమల రాయితీ నిధుల కోసం ప్రభుత్వానికి ఉత్తర్వులు పంపేందుకు లక్ష డిమాండ్ చేయగా,బాధితుడు మండేపూడి కమలాకర్ తో తొలుతగా 30వేలు ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్న శ్రీనివాసరావు, బాధితుల వద్ద నుండి,జెడ్పీ ప్రాంగణంలో డబ్బులు తీసుకునేందుకు వచ్చిన ఐపీవో శ్రీనివాసరావు ను,అదే సమయంలో దాడి చేసిన ఏసీబీ అధికారులకు లంచం తీసుకుంటూ పట్టు పడటంతో, శ్రీనివాసరావును అదుపులోకి తీసుకుని ఏసీబీ అధికారులు విచారిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## గుంటూరు జెడ్పీ ప్రాంగణంలో ఏసీబీ దాడులు

(మొదటి పేజీ తరువాయి)

పనిచేస్తున్న శ్రీనివాసరావు ,పరిశ్రమల రాయితీ నిధుల కోసం ప్రభుత్వానికి ఉత్తర్వులు పంపేందుకు లక్ష డిమాండ్ చేయగా,బాధితుడు మండేపూడి కమలాకర్ తో తొలుతగా 30వేలు ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్న శ్రీనివాసరావు, బాధితుల వద్ద నుండి,జెడ్పీ ప్రాంగణంలో డబ్బులు తీసుకునేందుకు వచ్చిన ఐపీవో శ్రీనివాసరావు ను,అదే సమయంలో దాడి చేసిన ఏసీబీ అధికారులకు లంచం తీసుకుంటూ పట్టు పడటంతో శ్రీనివాసరావును అదుపులోకి తీసుకుని ఏసీబీ అధికారులు విచారిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## శ్మశాన వాటికల పనులు రెండు నెలల్లో పూర్తవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

కాంట్రాక్టర్ కు కుదరకపోతే రద్దు చేయాలని అధికారులకు సూచించారు. పాత గుంటూరు శ్మశాన వాటికలో కోటి రూపాయలతో ఏర్పాటు చేసిన మిషన్ నిరుపయోగంగా ఉందని, దీనిని అధికారులు ఎందుకు పట్టించుకోవట్లేదని ప్రశ్నించారు. 15 రోజుల్లోగా శ్మశాన వాటిక పనులు ప్రారంభించి రెండు నెలల్లో పూర్తవ్వాలన్నారు. దీంతోపాటు అన్ని శ్మశానవాటికలు, నల్లచెరువు వాకింగ్ ట్రాక్ వద్ద వాచ్మెన్ నియామకం చేపట్టాలని కోరారు. సచివాలయ సిబ్బంది తక్కువగా ఉండడంతో ప్రజా సేవలకు అంతరాయం కలుగుతుందని, పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. సచివాలయాల రేషనలైజేషన్ ప్రక్రియలు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.

## రాష్ట్ర గ్రంథాలయ
# సంస్థ చైర్మన్ గోనుగుంట్లకు ఘన సన్మానం





**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరావు విదేశీ పర్యటన ముగించుకొని గురువారం రాష్ట్రానికి రావడం జరిగినది. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా పిడుగురాళ్ల సమీపంలోని రాజుపాలెం మండలం కొండమోడు పి.ఎస్.ఆర్ డిగ్రీ కాలేజ్ నందు ఆయనకు కెఎన్ఆర్ విద్యా సంస్థలు, పి ఎస్ ఆర్ డిగ్రీ కళాశాల డైరెక్టర్లు కోనేటి నరసింహారావు, బాడిశ మస్తాన్ రావు, అధ్యాపకులు, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో విద్యార్థులు కొద్దిసేపు ముచ్చటించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో తీసుకొస్తున్నటువంటి మార్పులు, తల్లికి వందనము వంటి పథకముల వల్ల తాము చాలా లబ్ధి పొందుతున్నాము అని అన్నారు. మా తరపున కూటమి ప్రభుత్వ మంత్రి నారా లోకేష్ బాబుకి ధన్యవాదాలు తెలియజేయవలసిందిగా కోటీశ్వరావుకి విద్యార్థులు విన్నవించుకున్నారు. అనంతరం కళాశాల డైరెక్టర్లు కోనేటి నరసింహారావు, బాడిశ మస్తాన్ రావు, మరియు అధ్యాపకులు గోనుగుంట్ల కోటేశ్వరావుని ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గోను గుంట్ల కోటేశ్వరావు, చిన్ననాటి స్నేహితుడైన కోనేటి నరసింహారావు, మందలపు వెంకటరత్నం పాల్గొన్నారు.

# మా ఆశ్రమానికి చెడ్డ పేరు తెస్తున్నారు

**– ఆశ్రమం నిర్వాహకురాలు షేక్ జమీల వెల్లడి**



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** మాకు చెందిన సాయి మదర్ థెరీసా అనాథ వృద్ధుల, వికలాంగుల ఆశ్రమం పేరిట కొంతమంది వ్యక్తులు ఆటోలలో ప్రచారం చేసుకుంటూ ప్రజల నుండి లబ్ధి పొందుతున్నారని, దానిద్వారా మా సంస్థకు చెడ్డ పేరు తెస్తున్నారని ఆ సంస్థ వ్యవస్థాపకురాలు షేక్ జమీల గురువారం విలేకరులకు తెలిపారు. పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల పట్టణానికి చెందిన షేక్ జమీల గురువారం విలేకరులతో మాట్లాడుతూ, గత 2021 వ సంవత్సరం తాను సాయి మదర్ థెరీసా అనాథ వృద్ధుల, వికలాంగుల ఆశ్రమం రిజిస్ట్రేషన్ చేసి ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. అప్పటినుండి తాము స్వతహాగానే, కొంతమంది దాతలు సహాయంతో ఆశ్రమాన్ని నడుపుతున్నట్లు ఆమె తెలిపారు. గత కొన్ని నెలలుగా తమ సంస్థ (ఆశ్రమం) పేరు వినియోగించుకుంటూ తమకు తెలియని కొంతమంది వ్యక్తులు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని వివిధ జిల్లాలలో ఆటోలలో ప్రచారం చేసుకుంటూ ప్రజల నుండి (వస్తువు, ధన, ధాన్య, రూపేనా) సహాయ, సహకారాలు పొందుతున్నారని జమీల ఆరోపించారు. వారు ఎవరో తమకు తెలియదని ఆమె అన్నారు. ఆశ్రమం అనుమతి లేకుండా గుర్తుతెలియని వ్యక్తులు లబ్ధి పొందుతున్నారని అన్నారు. ప్రజల మనసులలో ఆశ్రమానికి చెడ్డ పేరు వచ్చేలా వారు ప్రయత్నిస్తున్నారని ఆమె అన్నారు. ఆ ఆటోలకు, మా సంస్థకు ఎటువంటి సంబంధం లేదని షేక్ జమీల స్పష్టం చేశారు. అటువంటి వారిపై త్వరలో తాము పోలీస్ స్టేషన్లో కేసు పెట్ట నున్నట్లు జమీల తెలిపారు. తమ సంస్థ పేరు చెప్పుకుంటూ తిరుగుతున్న ఆటోలు కనిపించినట్లయితే 9505152603 నెంబర్‌కు ఫోన్ ద్వారా తెలియజేయవలసిందిగా ఆమె కోరారు. ఈ విషయంపై త్వరలో పల్నాడు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ లను కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు షేక్ జమీల విలేకరులకు తెలిపారు.

## మానసిక ఒత్తిడి
# నివారణకు కెఎల్‌యులో అవగాహన సదస్సు



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** విద్యార్థుల్లో ఒత్తిడిని తగ్గించేందుకు కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ సరికొత్త ప్రయత్నం మొదలుపెట్టింది. మానసిక కౌన్సిలర్ల ద్వారా విద్యార్థులకు మానసిక ఒత్తిడి నుంచి బయటపడడం ఎలా అనే అంశంపై అవగాహన కల్పిస్తున్నారు. చేయిస్తున్నారు. దీనివల్ల విద్యార్థుల్లో ఏకాగ్రత పెరగడంతో పాటు ఆత్మవిశ్వాసం కూడా పెరుగుతుందని భావిస్తున్నారు. అందులో భాగంగా మానసిక ఒత్తిడి నివారణ గురించి కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ లో ఉమెన్ డెవలప్మెంట్ సెల్ ఆధ్వర్యంలో గురువారం నాడు నిర్వహించారు. ఈ సదస్సు కు విజయవాడ లోని లలిత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మానసిక వైద్యురాలు డాక్టర్ మీనా ముఖ్య అతిథిగా హాజరయి విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీవితంలో పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు. ప్రస్తుతం విద్యార్థులు కూడా ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు. పరీక్ష ఒత్తిడి సమస్య , ఆందోళన, నిద్ర భంగం వంటి రకాల సమస్యలకు విద్యార్థులకు పరిష్కారాలను సూచించారు. ఉమెన్ డెవలప్మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ కె.రూత్ రమ్య మాట్లాడుతూ విద్యార్థుల్లో ఏకాగ్రత పెంచడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.. దీని ద్వారా విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో, వ్యక్తిత్వ వికాసంతో ఉన్నతంగా ఎదుగుతారని భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారదివర్మ, ప్రో వైస్ చాన్సలర్లు డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ కె.రాజశేఖరరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగం డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, డీన్ సలహాదారు డాక్టర్ హబీబుల్లాఖాన్, ఉమెన్ డెవలెప్ మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ రూత్ రమ్య తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ ఉద్యమ అమర వీరులకు ఘన నివాళులు



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** బషీర్బాగ్ విద్యుత్ ఉద్యమ అమర వీరుల స్ఫూర్తితో మరో ఉద్యమం చేయాలని సిపిఐ గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి అన్నారు. గురువారం పిడుగురాళ్ల పట్టణంలోని ఎస్ టి యు కార్యాలయం నందు వాపక్ష పార్టీల ఆధ్వ ర్యంలో విద్యుత్ ఉద్యమంలో అమరులైన రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వాములకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ, వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు పెట్టినారని అప్పుడు స్మార్ట్ మీటర్ల కు వ్యతిరేకంగా వామపక్ష పార్టీలు, తెలుగుదేశం పార్టీ పోరాటాలు చేసిందని, ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్డీఏ ప్రభుత్వం స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేస్తుందని అన్నారు. దీనికి వ్యతిరేకంగా ప్రజలు అందరూ ఉద్యమంలోకి రావాలని పిలుపునిచ్చారు. స్మార్ట్ మీటర్ల వల్ల పేదలకు, చిరు వ్యాపారులకు, చిన్న చిన్న పరిశ్రమలకు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారు అని అన్నారు. సిపిఎం పార్టీ నాయకులు తెలకపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, సర్దుబాటు చార్జీలతో ప్రజలపై 15 వేల కోట్ల భారం మోపారని, దీనిని ప్రభుత్వ భరించాలని అన్నారు. ఆదానితో కుదిరిన విద్యుత్ ఒప్పందం రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పిడుగురాళ్ల మండల కార్యదర్శి అక్కినపల్లి బాలయ్య, పార్టీ సీనియర్ నాయకులు షేక్ కరీముల్లా, పిడుగురాళ్ల మండలం సిపిఎం పార్టీ నాయకులు తెలకపల్లి శ్రీనివాసరావు, బత్తుల వెంకటేశ్వర్లు, దేవల్ల భూలక్ష్మి, ఎస్. వెంకటకృష్ణ, బి. కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి

**– ఎస్పీ సతీష్ కుమార్**



**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్ :**

గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో జూలై – 2025 నెలకు సంబంధించిన నేర సమీక్ష సమావేశం గురువారం జరిగింది. సమావేశంలో గుంటూరు జిల్లాలో నమోదైన వివిధ నేరాలపై సమగ్రంగా సమీక్ష జరిపి, దర్యాప్తు మరియు నేర నియంత్రణ చర్యలపై పోలీస్ అధికారులకు ఎస్పీ ముఖ్య సూచనలు చేశారు. మాదక ద్రవ్యాల నేరాలు, మహిళలపై నేరాలు, శారీరక దాడులకు సంబంధించిన కేసుల్లో పెండింగులో ఉన్న నాన్ బెయిలబుల్ వారంట్లను తక్షణమే అమలు చేయాలని ఆదేశించారు. తప్పిపోయిన వారి కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేసి, కుటుంబాలకు న్యాయం జరిగేలా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సూచించారు. హత్యలు, అత్యాచారాలు, ఆస్తి సంబంధిత నేరాల కేసుల్లో దర్యాప్తును ప్రాధాన్యంగా తీసుకొని, నిర్దేశిత గడువు లోపల పూర్తి చేసి, ఛార్జ్‌షీట్‌లు దాఖలు చేయాలని ఆదేశించారు. కొత్త నేర చట్టాల ప్రకారం నమోదు చేసిన, ప్రస్తావించిన కేసుల్లో 60 రోజులు, 90 రోజుల్లో దర్యాప్తు పూర్తి చేయడం తప్పనిసరి అని ఎస్పీ స్పష్టం చేశారు. మోసం, అధికార దుర్వినియోగం వంటి తెలుపు కాలర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాల కేసుల్లో పదేపదే నేరాలకు పాల్పడే వ్యక్తులపై ఎన్ డి పి ఎస్ చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలి. నిందితులపై నిరంతర నిఘా పెట్టి, వారి కార్యకలాపాలను నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలి. కార్యక్రమంలో ఎస్పీ గారితో పాటు అదనపు ఎస్పీలు రమణమూర్తి (అడ్మిన్), రవి కుమార్, డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## ప్రజలపై పడుతున్న
# విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా పోరాటాన్ని కొనసాగిస్తాం




**గుంటూరు నగర ప్రతినిధి:** విద్యుత్ అమరవీరుల పోరాట బాటను కొనసాగించటమే వారికి నిజమైన నివాళి అని వామపక్ష నాయకులు ఉద్ఘాటించారు. గురువారం లాడ్జి సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో విద్యుత్ అమరవీరుల నివాళుల కార్యక్రమం జరిగింది. 2000 సంవత్సరం ఆగస్టు 28న విద్యుత్ పోరాటంలో ప్రభుత్వ పోలీసు ధమనకాండలో మరణించిన విష్ణువర్ధన్ రెడ్డి, రామకృష్ణ, బాలస్వామి ఫోటోలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అమరవీరుల స్ఫూర్తితో ప్రజలపై పడుతున్న విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా పోరాటాన్ని కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్, ప్రభాకర్ రెడ్డి లు మాట్లాడుతూ 25 సంవత్సరాల క్రితం అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం విద్యుత్ చార్జీల పెంపుకు వ్యతిరేకంగా వంద రోజులు పాటు వామపక్ష పార్టీ ఆధ్వర్యంలో మహోద్యమం జరిగిందని, ప్రభుత్వం ఎంతటి దమనకాండకు పూనుకున్నా ప్రజలు వెనక్కి తగ్గలేదని, ఆ ప్రభావం వల్లే తర్వాత వచ్చిన ప్రభుత్వాలు విద్యుత్ భారాలు వేసేందుకు వెనకాడాయని తెలిపారు. 20 సంవత్సరాల తర్వాత కేంద్ర బిజెపి ప్రభుత్వ ఒత్తిడితో గత వైసిపి, ప్రస్తుత తెలుగు దేశం ప్రభుత్వాలు విద్యుత్ భారాలను ప్రజలపై మోపేందుకు సిద్ధమయ్యాయని విమర్శించారు. సర్దుబాటు ఇంధనపు చార్జీల పేరుతో వాడిన కరెంటు బిల్లు కంటే అదనపు చార్జీల బిల్లు ఎక్కువగా ఉండటంతో ప్రజలు బెంబేలు అవుతున్నారని తెలిపారు. దీనికి తోడు స్మార్ట్ మీటర్లను బలవంతంగా ఇళ్లకు బిగిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని విమర్శించారు. ఈ విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా వామపక్షాలు, ప్రజా సంఘాలు ప్రజలను చైతన్య పరుస్తున్నాయని భవిష్యత్తులో మహోద్యమానికి శ్రీకారం చుట్టి అమరవీరుల వారసత్వాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి సిపిఎం, సిపిఐ నగర కార్యదర్శులు కె నళినికాంత్, అరుణ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మాల్యాద్రి, సహాయ కార్యదర్శి మేడా హనుమంత రావు, వెలుగూరి రాధాకృష్ణమూర్తి, సీనియర్ నాయకులు నూతలపాటి వెంకటేశ్వర్లు,నగర కమిటీ సభ్యులు మంగా శ్రీనివాసరావు, వీరిగినేని వెంకటేశ్వర్లు, బి వెంకటేశ్వర రెడ్డి, చల్లా మరిదాసు, జంగాల చైతన్య,ధూపాటి వెంకటరత్నం,నగర సమితి సభ్యులు సురేష్, జగన్నాథం, ఆకిటి రామచంద్రుడు, విటల్ రెడ్డి, కొలిరంగారెడ్డి, షేక్ వలి, పచ్చల శివాజీ, యశ్వంత్, సిపిఐ ఎంఎల్, ఎంసిపిఐ యు, సిపిఐ ఎంఎల్ ప్రజాపోరు నాయకులు ఉల్లిగడ్డ నాగేశ్వరరావు, నాగలక్ష్మి, కోటేశ్వరరావు వామపక్ష నాయకులు ఎన్ భావన్నారాయణ, బి ముత్యాలరావు, యం ఎ చిష్టి సుధాకిరణ్, ఎల్ అరుణ, బి లక్ష్మణరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ అమరవీరుల
# త్యాగాల స్ఫూర్తితో స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** 2000 సంవత్సరంలో విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా హైదరాబాదులో బషీరాబాద్ వద్ద జరిగిన పోరాటంలో అమరులైన వారి త్యాగాల స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పలువురు వామపక్ష నాయకులు మాట్లాడుతూ పిలుపునిచ్చారు. మంగళగిరి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ పార్టీల ఆధ్వర్యంలో సంస్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. వామపక్షాల నాయకులు మాట్లాడుతూ 2000 సంవత్సరంలో ఆనాటి టిడిపి ప్రభుత్వం విద్యుత్ రంగంలో సంస్కరణ తీసుకువచ్చి ప్రజలపై పెను వారాలు మోపడం జరిగిందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో జరిగిన విద్యుత్ వ్యతిరేక పోరాట ఉద్యమంలో ప్రజలు లక్షలాదిమంది పాల్గొని ఉద్యమించాలని అన్నారు. ఆ ఉద్యమ స్ఫూర్తితో మరల ఆంధ్రప్రదేశ్లో స్మార్ట్ మీటర్లు బిగించడానికి ప్రభుత్వం తీసుకుని నిర్ణయానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని విద్యుత్ వినియోగదారులకు పిలుపునిచ్చారు. గత వైసిపి ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల విధానాన్ని తీసుకువచ్చిందని అన్నారు. ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న టిడిపి నాయకులు స్మార్ట్ మీటర్లు పగలగొట్టాలని ప్రజలకు పిలుపునివ్వడం జరిగిందని అన్నారు. నేడు అదే నాయకులు స్మార్ట్ మీటర్లను బిగించడానికి పూనుకున్నారని విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు ఒకరకంగా, అధికారం లేనప్పుడు మరొకరకంగా పాలక పార్టీల నాయకులు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. 14 నెలల పాలనలో 27,000 కోట్ల రూపాయలు విద్యుత్తు బారాలు వినియోగదారులపై వేయడం జరిగిందని విమర్శించారు. విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని చెప్పిన మంత్రి నారా లోకేష్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట తప్పారని అన్నారు. ఈ కార్యక్రమంలో




సిపిఎం పట్టణ కార్యదర్శి వివి జవహర్లాల్, సిపిఎం జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య, సిపిఎం సీనియర్ నాయకులు పి బాలకృష్ణ, సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాలాజీ, పట్టణ నాయకులు ఎం చంద్రారావు, ఎస్ గణేష్, ఎం నాగేశ్వరావు, జే బ్రాహ్మణి, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి ఏ ప్రభాకర్, సిపిఐ మంగళగిరి మండల కార్యదర్శి జే జాన్ బాబు, సిపిఐ నాయకులు చిన్ని సత్యనారాయణ, జె సాంబశివరావు, పి నాగేశ్వరరావు, యు సత్యనారాయణ, సిపిఐ ఎంఎల్ నాయకులు కే కోటేశ్వరరావు, కే ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గురజాల పట్టణంలో ఆనిగ్రేస్ వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమం



**గురజాల మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఆనిగ్రేస్ వృద్ధాశ్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం సందర్భంగా, "చేయూత" అనే సేవా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ అభిమాని చర్లగుడిపాడు గ్రామానికి చెందిన కావూరి రామారావు సహకారంతో 14 నెలలుగా కొనసాగుతుంది. వినాయక చవితి పర్వదినంసందర్భంగా వృద్ధాశ్రమంలో 14 నెలకు సంబంధించిన నిత్యవసర సరుకులు – వంటనూనె, కూరగాయలు, పండ్లు – అందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కావూరి రామారావుప్రతినిధిగా గూడూరు జానకిరామ్ ఆశ్రమ నిర్వాహకుడు చింతకాయల యేసయ్య తదితరులు పాల్గొన్నారు.

# పీఏసీఎస్ ఛైర్మన్ పిచ్చిరెడ్డికి అభినందనలు



**మంగళగిరి,మేజర్ న్యూస్:** ఇటీవల నగరంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఛైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన గాదె పిచ్చిరెడ్డిని గురువారం నంబూరు శ్రీ ప్రోలయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు కలిసి అభినందించారు. సంఘం అధ్యక్షులు ఈమని ప్రతాపరెడ్డి, నాయకులు పిచ్చిరెడ్డిని శాలువాతో సత్కరించి బొకే అందజేశారు. అనంతరం ప్రతాపరెడ్డి మాట్లాడారు. మూడు దశాబ్దాల పైగా పార్టీలో పనిచేస్తున్న పిచ్చిరెడ్డి సేవలను దేశం పార్టీ గుర్తించి ఛైర్మన్ పదవి ఇచ్చి గౌరవించడం అభినందనీయమన్నారు. నంబూరు జడ్పీ హైస్కూల్ 75 సంవత్సరాల ఫంక్షన్ కు సహకరించడంతోపాటు, హైస్కూల్లో నిర్మాణం జరిగిన ప్లాటినం జూబ్లీ భవన నిర్మాణానికి గ్రామంలోని పూర్వ విద్యార్థుల నుంచి రెండు లక్షల రూపాయలు సేకరించి ఆర్థిక సహకారం అందించారన్నారు. పిచ్చిరెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఛైర్మన్ పిచ్చిరెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థిగా హైస్కూల్ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తామన్నారు. రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ సహకారంతో పీఏసీఎస్ పరిధిలోని తొమ్మిది గ్రామాల రైతులకు అందుబాటులో ఉండి, రైతాంగం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి, హైకోర్టు అడ్వకేట్ డాక్టర్ నంబూరు నాగేశ్వరరావు, సంఘం ప్రతినిధులు అన్నపురెడ్డి బ్రహ్మారెడ్డి, తులాబందుల తాతయ్య, వల్లభాపురపు రాజకుమార్, ఆర్దల శంకరరావు పాల్గొన్నారు.

# రాష్ట్ర గ్రంథాలయ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావుకు ఘన స్వాగతం





**నరసరావుపేట మేజర్ న్యూస్ :** రాష్ట్ర గ్రంథాలయ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు విదేశీ పర్యటన ముగించుకుని గురువారం నరసరావుపేటకు చేరుకున్నారు. ఈ సందర్భంగా నకరికల్లు అడ్డ రోడ్డు నుంచి నరసరావుపేట టౌన్ హాల్ వరకు కూటమి నాయకులు, కార్యకర్తలు వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ ర్యాలీలో నరసరావు పేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొని గోనుగుంట్ల కోటేశ్వర రావుకు స్వాగతం పలికారు. నరసరావుపేట పట్టణంలోని ప్రధాన వీధుల మీదగా టౌన్ హాల్ వరకు సాగింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా స్వాగతం పలికారు. గోనుగుంట్ల కోటేశ్వరరావు ఈ స్వాగతంపై సంతోషం వ్యక్తంచేస్తూ, నరసరావుపేట ప్రజలు, కూటమి నాయకులు చూపిన ఆప్యాయ తకు కృతజ్ఞతలు తెలిపారు.

# డా. జి వీరరాఘవయ్యకు సైంటిఫిక్ లారేల్స్ విశిష్ట విద్యావేత్త అవార్డు

**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :**




పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్సెస్ కళాశాల ప్రిన్సిపాల్ వీరారాఘవయ్యకు ప్రతిష్టత్మకమైన సైంటిఫిక్ లారేల్స్ అవార్డు లభించినట్లు పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్సెస్ కళాశాల యాజమాన్య అధ్యక్షులు కాళహస్తి సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తమిళనాడు విల్లుపురంలో స్థాపించబడిన సైంటిఫిక్ లారేల్స్ ప్రముఖ అంతర్జాతీయ శాస్త్రీయ అవార్డులను విశిష్ట పండితులకు, నిపుణులకు మరియు పరిశోధకులకు ఆందిస్తుందని, ముఖ్యంగా సైన్స్ & టెక్నాలజీ లో విశేషకృషి చేసిన వారికీ సైంటిఫిక్ లారెల్స్ అవార్డులను అందిస్తుందని, ఇది భారత ప్రభుత్వ కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (MCA) ఆమోదం పొందిన సంస్థ అని సైంటిఫిక్ లారేల్స్ 2025 అవార్డ్స్ నామినేషన్స్ లో డా. జి వీర రాఘవయ్య కు కంప్యూటర్ సైన్స్ & ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ లో డిస్టింగ్విష్డ్ ఎకడమీషియన్ అవార్డుని అందిచడం జరిగినదని, దాదాపు మూడు దశాబ్దాల విద్యా బోధన, సురక్షిత వ్యవస్థలు మరియు కృత్రిమ మేధస్సులో ప్రభావవంతమైన పరిశోధన మరియు అనేక జాతీయ మరియు అంతర్జాతీయ గుర్తింపులతో, ప్రొఫెసర్ డాక్టర్ గుర్రం వీర రాఘవయ్య సైంటిఫిక్ లారెల్స్ కింద విశిష్ట విద్యావేత్త అవార్డుకు ఎంపిక చేయడం జరిగినదని, వారు పబ్లిష్ చేసిన పేపర్స్ భవిష్యత్ తరాల కంప్యూటర్ సైన్స్ నిపుణులను మరియు క్వాంటం క్రిప్టోగ్రఫీ, ఏ ఐ అప్లికేషన్లు మరియు డిజిటల్ భద్రత వంటి అత్యాధునిక రంగాలలో అధునాతన జ్ఞానాన్ని పెంపొందించుటకు తోడ్పాడతాయని భావించి సైంటిఫిక్ లారెల్స్ కింద "విశిష్ట విద్యావేత్త అవార్డును అందించడం జరిగినదని,ఈ అవార్డు రావడం కళాశాలకు కూడా గొప్ప గౌరవం అని అయన పేర్కొన్నారు. అవార్డు అందుకున్న ప్రిన్సిపాల్ వీరరాఘవయ్యకు కళాశాల పాలకవర్గ సభ్యులు మరియు అధ్యాపకులు విద్యార్థిని, విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేసినారు.

# చవితి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బూర్ల

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :**


గుంటూరు నగర శివారులోని పలు గ్రామాల్లో జరుగుతున్న వినాయక చవితి వేడుకల్లో ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు గురువారం పాల్గొన్నారు. స్వర్ణ భారత్ నగర్, రత్నగిరి నగర్, పెదపలకలూరు పరిధిలోని పెదపలకలూరు, సత్య అపార్ట్మెంట్స్, బృందావన అపార్ట్మెంట్స్‌లలో ఏర్పాటుచేసిన విగ్రహాల వద్ద పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు రామాంజనేయులు మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు కూటమి ప్రభుత్వం చల్లని పాలన కొనసాగుతుందని రాష్ట్రంలో సంక్షేమ పాలన సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయ్యిందని ప్రజలందరూ జీవితాలలో విఘ్నాలు తొలగిపోయి సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరారు. కార్యక్రమం లో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అన్నదానం మహాదానం

**– వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నసీర్**

**గుంటూరు, మేజర్ న్యూస్ :** వినాయక చవితి సందర్భంగా గుంటూరు నగరంలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక చవితి మండపాలను తూర్పు ఎమ్మెల్యే నసీర్ గురువారం దర్శించుకున్నారు. మండపాల్లో వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన ఉన్న కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ విఘ్నేశ్వరుని ఆశీస్సులు సర్వ జనావళిపై ఉండాలని, ఉత్సవాలను సంతోషంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. అన్నదానం మహాదానమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.



# విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

**తెనాలి, మేజర్ న్యూస్ :** ట్రోప్ చార్జీలు విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ప్రజల్లో ఉద్యమించాలని సిపిఎం సీనియర్ నాయకులు ములకా శివ సాంబిరెడ్డి పిలుపునిచ్చారు. కొల్లిపర మండలం దావులూరులో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూటమి నాయకులు స్మార్ట్ మీటర్లు పగలగొట్టండి కేసులు పెడితే మేము చూసుకుంటాం అని చెప్పి ఇప్పుడు అధికారులకు వచ్చి దగ్గరుండి బలవంతంగా వార్డు మీటర్లు బిగించటం దుర్మార్గం అన్నారు. ట్రూ అప్ చార్జీలు విద్యుత్ సంకలు పేరుతో ఎడాపెడా వాయిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గత 20 సంవత్సరాల కిందట ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైదరాబాదు బషీర్బాగ్ లో జరిగిన విద్యుత్ ఉద్యమంలో అమరులైన రామకృష్ణ విష్ణువర్ధన్ రెడ్డి బాలస్వామి పోరాట స్ఫూర్తితో వినియోగదారులు ప్రజలు పోరాటంలో రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిలుగు ముక్కంటి పిల్లి బాబురావు కాబోతు క్రాంతి పల్లె మధుసూదన్ పీకా విజయరావు బేతాళ శేఖర్ బాబు అంబటి సుధాకర్ కోలాటి రవి కోలాటి సంగీతరావు తదితరులు పాల్గొన్నారు.



# నిరులలో క్వాంటమ్ వ్యాలీ అంతర్గత హ్యాకథాన్



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో జరుగుతున్న అమరావతి క్వాంటం హ్యాకథాన్ –2025లో భాగంగా గురువారం పెదపల కలూరు విజ్ఞాన్ నిరుల ఇంజినీరింగ్ కళాశాలలో అంతర్గత హాకథాన్ నిర్వహించినట్లు విజ్ఞాన్ నిరుల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రాధిక తెలిపారు. ఈ హాకథాన్ లో ఐదు జట్లు గా 30 మంది విద్యార్థినులు పాల్గొనగా... రెండు జట్ల ను సెప్టెంబర్ 8 వ తేదీన జరగనున్న సెమీ ఫైనల్ కు ఎంపిక చేసినట్టు ఆమె తెలిపారు. క్వాంటమ్ సాంకేతిక పరిజ్ఞానంలో అనుభవం కల్గిన ఇద్దరు ఐటీ రంగ ప్రతినిధులు దీనికి జడ్జిలుగా వ్యవహరించారు. సెమీ ఫైనల్ కు ఎంపిక అయినవారికి అభినందనలు తెలిపారు.

# విఘ్నేశ్వరుని పూజాలో సతీ సమేతంగా పాల్గొన్న డాక్టర్ గజ్జల






**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :**
మండలం రెంటపాళ్ళ గ్రామంలో వినాయక చవితి సందర్భంగా కొర్లకుంట వెంకటేశ్వర్లు ఏర్పాటుచేసిన విగ్నేశ్వరుని పూజా కార్యక్రమంలో నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి వారి సతీమణి డాక్టర్ ప్రియాంక కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాయపాటి పురుషోత్తమరావు కొర్లకుంట వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చవితి వేడుకలు

**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :** గుంటూరు మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం వినాయక చవితి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. అన్ని గ్రామాల్లో భక్తులు పోటాపోటీగా స్వామి వారి విగ్రహాలను పందిళ్లలో ఏర్పాటు చేశారు. రంగురంగుల విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. లాలుపురం గ్రామంలో సుమారు 15 ప్రాంతాల్లో విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఏటుకూరు, పోత్తూరు, చల్లవారిపాలెం, నల్లపాడు, వెంగలయపాలెం, తురకపాలెం, పెద్ద పలకలూరు గ్రామాల్లో ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. ఆదివారం అధిక మొత్తంలో ఘననాథున్ని నిమజ్జనానికి భక్తులు ఏర్పాట్లు చేస్తున్నారు. చల్లవారిపాలెంలో అవతార్ వరల్డ్ పేరుతో ప్రత్యేక సెట్టింగులతో గణనాథుణ్ణి ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుంటున్నారు. ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతిరోజు హోమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.




# బషీర్ బాగ్ అమరవీరుల సాక్షిగా కరెంటు ఉద్యమం కొనసాగింపు

**– సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి నాగేశ్వరరావు**



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2000 సంవత్సరం ఆగస్టు 28న జరిగిన కరెంటు ఉద్యమంలో అశువులు బాసిన అమరవీరుల సాక్షిగా రాష్ట్రంలో కరెంటు ఉద్యమాన్ని కొనసాగిస్తామని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ ముప్పాళ్ళ నాగేశ్వరరావు అన్నారు. సిపిఐ, సిపిఎం మరియు రాష్ట్రంలోని వామపక్షాల రాష్ట్ర పిలుపుమేరకు గురువారం రాష్ట్రవ్యాప్తంగా బషీర్బాగ్ అమరవీరులకు నివాళులు అర్పిస్తూ రాష్ట్రంలో కరెంటు ఉద్యమాలకు ప్రతిన బూనాలని ఇచ్చిన పిలుపుమేరకు గురువారం నాడు పల్నాడు జిల్లా నరసరావుపేట లోని గాంధీ పార్క్ వద్ద బషీర్బాగ్ అమరవీరులకు వామపక్షాల ఆధ్వర్యంలో సంస్కరణ సభ నిర్వహించడం జరిగింది. ఈ సభకు సిపిఎం నాయకురాలు శివపార్వతి అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ హైదరాబాద్ బషీర్బాగ్ చౌరస్తాలో 25 సంవత్సరాల క్రితం కరెంటు ఉద్యమంలో పాల్గొన్న సిపిఐ సిపిఎం వామపక్షాలు నాయకులు సురవరం సుధాకర్ రెడ్డి కే నారాయణ కొరటాల సత్యనారాయణ వామపక్షాల నాయకులు కార్యకర్తలు వేలాది మంది పాల్గొన్నారు ఆనాటి చంద్రబాబు ప్రభుత్వం పోలీసులచే ఆ ర్యాలీపై విరుచుకుపడి లాఠీ జార్జి పోలీసు కాల్పులు చేసిన సందర్భంగా బాలస్వామి, రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, పోలీస్ కాల్పులకు అమరులైనారని అనేక వందల మంది గాయాల పాలయ్యారని మృతి చెందిన అమరవీరుల కు నివాళులర్పించి ఆ ఉద్యమ స్ఫూర్తితో రాష్ట్రంలో మరో కరెంటు ఉద్యమాన్ని నిర్మించాలని ఆయన అన్నారు. ఎన్నికలప్పుడు చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు తాను అధికారంలోకి వస్తే కరెంటు చార్జీలు పెంచనని ప్రజలకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక 15 వేల 500 కోట్ల రూపాయల కరెంటు చార్జీలు పెంచారని అనేక అక్రమాలతో కూడిన సోలార్ ఎనర్జీ, స్మార్ట్ మీటర్ ఒప్పందాలు చేసుకున్నారని అధికారుల్లోకి రాకముందు ఈ ఒప్పందాలను రద్దు చేస్తామని అధికారంలోకి వచ్చిన తరువాత,ఆ ఒప్పందాలను అమలు చేయబోనుకోవడం రాష్ట్ర ప్రజలను మోసం చేయడమే అన్నారు. ఆ ఫలితంగా రాష్ట్రంలోని ప్రజలపై కరెంటు భారాలు విపరీతంగా పడనున్నాయని ఆయన అన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలకు ప్రభుత్వ సంస్థలకు స్మార్ట్ మీటర్లు బిగించిన ఫలితంగా రెండింతలు మూడింతలు రీడింగ్ పెరిగి అధిక కరెంటు చార్జీలు కట్టవలసి వస్తున్నదని చిన్నచిన్న పరిశ్రమల వారు లబోదిబోమంటున్నారని రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో నివాస గృహాలకు స్మార్ట్ మీటర్లను బిగించిన ఫలితంగా 500రు. లు కరెంటు బిల్లు వచ్చేవారికి 1500 రూపాయలు వస్తున్నదని గతంలో 1000 రూపాయలు బిల్లు వచ్చేవారికి మూడు వేల రూపాయలు బిల్లు వస్తుందని ప్రజలు అల్లాడిపోతున్నారని కావున రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్రంలో పెంచిన కరెంటు చార్జీలు 15 వేల కోట్ల రూపాయలు ఉపసంహరించుకోవాలని ట్రూ అప్ చార్జీల పేరుతో మరో 12 వేల కోట్ల రూపాయలు ప్రజలపై భారాలు మోపాలని ప్రయత్నించటం విరమించుకోవాలని స్మార్ట్ మీటర్లను ఎత్తివేయాలని, సోలార్ ఎనర్జీ ఒప్పందాలను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంకా సిపిఐ, సిపిఎం, యంసిపిఐయు, సిపిఐ ఎమ్మెల్ లిబరేషన్ పిడిఎమ్ పార్టీల నాయకులు ఏ మారుతీ వరప్రసాద్, రామాంజనేయులు నాయక్, రెడ్ బాష, తోట ఆంజనేయులు, వై వెంకటేశ్వరరావు తదితరు పాల్గొని నివాళులర్పించి మరో కరెంటు ఉద్యమాన్ని కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు,ఎం సుబ్బారావు, రంగయ్య, వైదన వెంకట్, చినజాన్ సైదా సిపిఎం సిలార్ రామారావు ఇతర వామపక్ష నాయకులు పాల్గొన్నారు.

# నాగళ్ళ సేవలు చిరస్మరణీయం

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** పెదవడ్లపూడి చైతన్య నగర్ రేవేంద్రపాడు వంతెన వద్ద ఉన్న జ్ఞాన సాయిబాబా మందిరంలో సీపీఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ నాగళ్ళ రామకృష్ణయ్య 31వ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు నాగళ్ళ వెంకట్రావు ఆధ్వర్యంలో గురువారం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. నాగళ్ళ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సీనియర్ సీపీఐ నేత ఆవుల బసవ పున్నయ్య మాట్లాడారు. పేద ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేశారన్నారని, మరణించి 31 సంవత్సరాలు అయిన మరిచిపోలేని వ్యక్తి రామకృష్ణయ్య అని ఆయన అన్నారు. సీపీఐలో రాష్ట్ర స్థాయి వరకు వివిధ పదవులు నిర్వహించి నిరుపేదల కోసం ఎన్నో ఉద్యమాలు చేశారన్నారు. నాగళ్ళ ఆశయ సాధన కోసం సీపీఐ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు భావన లక్ష్మీనారాయణ, చిట్టిబొమ్మ శ్రీనివాసరావు, షేక్ కరిముల్లా, సింహాద్రి వెంకటేశ్వరరావు, మిరియంపల్లి సాంబశివరావు, భావన వెంకటేశ్వరరావు, జవ్వాది వీరయ్య, సైకం శివయ్య, మందిరం ప్రతినిధులు కుర్రేటి ఏసుబాబు, నాగళ్ళ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ శక్తి భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి: మున్సిపల్ వైస్ చైర్మన్ కలివెల జ్యోతి కిషోర్



**మాచర్ల మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీల్లో, కీలక పథకమైన స్త్రీ శక్తి పథకాన్ని విజయవంతంగా అమలు చేసి, మహిళా మణులందరికీ ఆర్థిక భరోసాను చేకూర్చిన కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు, నారా లోకేష్ బాబుకు, మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డికి కృతజ్ఞతలు తెలిపేందుకు మహిళలచే కారంపూడి మండల కేంద్రంలో (శుక్రవారం రోజు) నేడు నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని, మాచర్ల మున్సిపల్ వైస్ చైర్మన్ కలివెల జ్యోతి కిషోర్ కోరారు. ఈ సందర్భంగా గురువారం వైస్ చైర్మన్ జ్యోతి మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలన్నీ 90శాతం అమలయ్యాయని, ఒక ఏడాది కాలంలోనే ప్రజలకు సంతృప్తికరమైన సంక్షేమాన్ని చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అందించిందని వివరించారు. మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం వంటి పథకాలను అమలు చేసి, ఆడపడుచుల ఆర్థిక ప్రగతికి చేయూతనందిస్తున్నామని వైస్ చైర్మన్ జ్యోతి అన్నారు. ఈ భారీ బహిరంగ సభకు మాచర్ల నియోజకవర్గంలోని అన్నీ మండలాల నుంచి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, మాచర్ల పురపాలక సంఘ వైస్ చైర్మన్ కలివెల జ్యోతి కిషోర్ పిలుపునిచ్చారు.

# శ్రీ వాసవి యువశక్తి ఆధ్వర్యంలో 2000 మట్టి బొమ్మలు పంపిణీ



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** శ్రీ వాసవి యువశక్తి ఆధ్వర్యంలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని 2000 మట్టి వినాయకుని ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దరువూరి నాగేశ్వరరావు, కొల్లిపర కాశీ విశ్వనాథం, జవ్వాజి రామ్మోహన్ రావు, చౌటా శ్రీనివాసరావు, పోతుగంటి రామకోటేశ్వరరావు లు విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంవత్సరం మొదటి ప్రోగ్రాంగా మట్టి బొమ్మల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయటం ఎంతో ఆనందంగా ఉందని తెలియజేశారు. కొల్లిపర నరసింహారావు, జవ్వాజి సుబ్బారావు, ఆర్యవైశ్య ప్రముఖులు చలివేంద్ర సంఘం అధ్యక్షులు బచ్చు కొండలు, ఉపాధ్యక్షులు మల్లయ్య, ఆతుకూరి చినబాబు, దివ్వెల శ్రీనివాసరావు, కూకుట్ల శ్రీనివాసరావు, దేవరశెట్టి రవికుమార్, సభ్యులు కొత్త రామకృష్ణ, కాకరపర్తి సుబ్రహ్మణ్యం, కూకుట్ల రాధాకృష్ణ, చీమకుర్తి అనిల్, లఘువరపు రమేష్, భవిరిశెట్టి రంజిత్,గ్రంధి మోహన్, మున్నూలూరి పుల్లారావు, పాల్గొని మట్టి బొమ్మలు పంపిణీ చేశారు.

# ఎరువుల దుకాణాల తనిఖీ


**తెనాలి, మేజర్ న్యూస్ :**
మారిస్ పేట ఉన్న ఎరువుల దుకాణాలను పోలీస్ శాఖ, రెవెన్యూ, అగ్రికల్చరల్ శాఖ అధికారులు గురువారం తనిఖీ చేశారు . ఎరువుల దుకాణాల్లో స్టాక్ లిస్ట్ లను గోడౌన్లో ఉన్న ఎరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కె. గోపాలకృష్ణ మాట్లాడుతూ మండలంలో ఎరువుల కొరత లేదని రైతులకు అవసరమైన డీఏపీ, యూరియా పుష్కలంగా ఉన్నట్లు తెలిపారు. త్రీ టౌన్ సీఐ సురేష్ బాబు మాట్లాడుతూ ఎవరైనా కృత్రిమ కొరత సృష్టిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఎరువులు నిర్ణీత ధరల కంటే ఎక్కువ అమ్మితే వారిపోయి కేసులు నమోదు చేస్తామన్నారు. మండల వ్యవసాయాధికారి కె. సుధీర్ బాబు మాట్లాడుతూ ఎరువులను అధిక ధరలకు అమ్మిన ట్లు తెలిస్తే వారి లైసెన్సును రద్దు చేయనున్నట్లు తెలియజేశారు.



# గురజాల ప్రాంత ప్రజలకు అత్యుత్తమ వైద్యాన్ని అందించడమే మా ధ్యేయం

**గురజాల మేజర్ న్యూస్ :** గురజాల పట్టణములోని ప్రముఖ డివిసి మెడికల్ డైరెక్టర్ డాబీ చల్లగుండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏడు వసంతాలు పూర్తి చేసుకొని. 8వ వార్షికోత్సవ అడుగు పెడుతున్న శుభ సందర్భంగా. అతి తక్కువ ఖర్చులచే గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యుత్తమ వైద్యాన్ని అందించాలనే ఉద్దేశంతో మా ప్రజా సేవకుల పట్ల ప్రజలకు విశ్వాసం విధేయత చూపుతూ మా డివిసి హాస్పిటల్ ఎనిమిదవ వార్షికోత్సవం సందర్భంగా నర్సులకు సిబ్బందికి సాంకేతిక నిపుణులకు రాబోయే రోజులలో మరింత వైద్య సదుపాయాలతో మీ ముందుకు వస్తానని డివిసి డైరెక్టర్ డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాసరావు అన్నారు.

# మండల గ్రామాల్లో కొనసాగుతున్న గణపతి నవరాత్రుల ఉత్సవాలు



**దుగ్గిరాల , మేజర్ న్యూస్ :**
దుగ్గిరాల మండల గ్రామాల్లో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా దుగ్గిరాల డాక్టర్స్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద గణపతి నవరాత్రుల్లో భాగంగా రెండవ రోజు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. గత 15 సంవత్సరాలుగా వినాయకుని విగ్రహాన్ని ఏర్పాటు చేసి నవరాత్రి ఉత్సవాలు కొనసాగిస్తూ నిమజ్జనం రోజు న భోజనాలు ఏర్పాటు చేయటం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు .



# సెప్టెంబర్ 13న పిడుగురాళ్ల కోర్టులో జాతీయ లోక్ అదాలత్



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :**
జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, గుంటూరు వారి ఆదేశాల మేరకు సెప్టెంబర్ 13న (రెండవ శనివారం) మండల న్యాయ సేవాధికార సంస్థ, పిడుగురాళ్ళ ఆధ్వర్యంలో స్థానిక సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లుగా మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ కమ్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) టి. ప్రవల్లిక ఒక ప్రకటనలో తెలియజేశారు. పిడుగురాళ్ళ కోర్టు పరిధిలోని కక్షిదారులు జరగబోవు జాతీయ లోక్ అదాలత్ లో రాజీ పడదగిన క్రిమినల్, సివిల్, చెక్ బౌన్స్, ఎక్సైజ్ కేసులు, కుటుంబ తగాదాలు, ప్రి లిటిగేషన్ కేసులు (ముందస్తు వాజ్యములను) తదితర కేసులు రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవచ్చునని పేర్కొన్నారు. తద్వారా కక్షిదారులకు సమయము, ధనము ఆదా అవుతుందని వెల్లడించారు. సెప్టెంబర్ 13న (రెండవ శనివారం) పిడుగురాళ్ళ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు ప్రాంగణంలో జాతీయలోక్ అదాలత్ జరగనుందని ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగ పరచుకోవాల్సినదిగా కోరడమైనది. అదాలత్ కు సంబంధించి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె కుమారస్వామి, న్యాయవాదులు, బ్యాంకు ప్యానెల్ న్యాయవాదులు, పిడుగురాళ్ళ, మాచవరం, ఎక్సైజ్ పోలీసు అధికారులు, శ్రీరామ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ అధికారులతో సమీక్షా సమావేశము నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో చైర్ పర్సన్ కమ్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) టి ప్రవల్లిక మాట్లాడుతూ సమావేశంలో పాల్గొనిన అధికారులను ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కరించుటకు కృషి చేయవలసిందిగా కోరారు.

# ఘనంగా శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం వార్షికోత్సవ వేడుకలు



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల ప్రధాన రహదారి పై కొత్త లాకుల వద్ద 40 అడుగుల శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానము నందు ప్రథమ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. అర్చకులు అద్దేపల్లి హరికృష్ణ ఆధ్వర్యంలో అభయాంజనేయ స్వామికి పంచామృత అభిషేకాలు ,విశేష సహస్రనామ పూజ, మన్యుసూక్త హోమాలు ,మహిళలచే హనుమాన్ చాలీసా పారాయణాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన గూడూరు వెంకటరావు హైమావతి ఉషారాణి దంపతులు బోల్లు రవీంద్రబాబు రాధిక, జూటూరి మోహన్రావు శ్రావ్య దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అర్చకులు వేదమంత్రాలు నడుమ ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టగా వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# దుగ్గిరాల పసుపు మార్కెట్ యార్డులో భవనాల మరమ్మతులకు ప్రతిపాదనలు సిద్ధం చేసిన మార్కెట్ కమిటీ



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :**
దుగ్గిరాల వ్యవసాయ మార్కెట్ యార్డులో వివిధ భవనాల మరమ్మతులకు 2.77 కోట్ల తో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు మార్కెట్ కమిటీ గురువారం ప్రతిపాదనలు సిద్ధం చేశారు. మార్కెట్ కమిటీ కార్యాలయం లో. యార్డు చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ శాఖ మరియు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సహకారంతో యార్డులో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. దుగ్గిరాల రైలుపేటలోని చెక్ పోస్ట్ నుంచి కొత్త మార్కెట్ యార్డ్ వం-కు 1.87 కోట్లతో సిమెంట్ రోడ్ నిర్మాణం చేయనున్నట్లు ,పాత యార్డులో వివిధ భవనాలు, గోడౌన్లు, ఆక్షన్ ప్లాట్ఫారంలు మరమ్మత్తులు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు కమిటీలో తెలియజేశారు. సమావేశంలో చైర్మన్ ఝాన్సీ రాణి ,వైస్ చైర్మన్ రవి కిషోర్ యార్డ్, ఉన్నత శ్రేణి కార్యదర్శి జేవి సుబ్బారావు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# యర్రబాలెంలో పట్ట పగలే చోరీ

**– ద్విచక్ర వాహనం, వెండి కుందులు, రూ. 15వేల నగదు మాయం**

**మంగళగిరి, మేజర్ న్యూస్ :**
మంగళగిరి – తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెంలో పట్ట పగలే చోరీ జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సేకరించిన వివరాల మేరకు... యర్రబాలెంలోని నోరి వారి వీధికి చెందిన ఫణి శ్రీరామ్ చిట్స్‌లో ఉద్యోగిగా పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. బుధవారం వినాయక చవితి పండుగ కావడంతో ఇంటి తలుపులకు తాళాలు వేసి ఫణి తన భార్యతో కలిసి కారులో విజయవాడలోని తన తల్లిదండ్రుల నివాసానికి బయలుదేరి వెళ్లారు. అదే రోజు రాత్రి తిరిగి ఇంటికి వచ్చారు. తలుపు తాళాలు పగులగొట్టి ఉండటంతో పాటు ఇంటి ఆవరణలో పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనం మాయమైంది. లోపలికి వెళ్ళి చూడగా దేవుడి గదిలోని రెండు వెండి దీపపు కుందులతో పాటు హ్యాండ్ బ్యాగ్‌లోని రూ. 15వేల నగదు కూడా మాయమైంది. దీంతో బాధితుడు ఫణి తన నివాసంలో జరిగిన చోరీపై మంగళగిరి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా దర్యాప్తు చేపట్టారు.

**ద్విచక్ర వాహనాలు వరుసగా చోరీలు...**

మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి యర్రబాలెంలో గత కొన్ని రోజుల వ్యవధిలో మూడు ద్విచక్ర వాహనాలు చోరీకి గురైయ్యాయి. యర్రబాలెం కు చెందిన తాడేకోరు రమేష్ బాబు ద్విచక్ర వాహనం చోరీకి గురైంది. యర్రబాలెం జానకీ అమ్మ వారి ఆలయం ప్రాంతానికి చెందిన మల్లేష్ ఇంటి ఎదుట రోడ్డుపై పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని దుండగులు చాకచక్యంగా దొంగిలించుకుని పారిపోయారు. తాజాగా నోరి వారి వీధికి చెందిన ఫణి నివాసంలో పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాన్ని సైతం దుండగులు మాయం చేశారు. యర్రబాలెం లో గత కొన్ని రోజుల వ్యవధిలోనే మూడు ద్విచక్ర వాహనాలు చోరీకి గురికావడం పట్ల పలువురు వాహనదారులు, స్థానిక ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.



# ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నివాళులు




**దుగ్గిరాల ,మేజర్ న్యూస్ :** విద్యుత్ చార్జీలను తగ్గించాలని కోరుతూ వామపక్షాల ఆధ్వర్యంలో 2000 సంవత్సరంలో ముషీరాబాద్ నందు విద్యుత్ పోరాటం చేయగా పోరాటంలో ముగ్గురు చనిపోయారని, మృతువీరులకు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గురువారం పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రతిజ్ఞ చేశారు . ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జెట్టి. బాలరాజు, సిపిఐ మండల కార్యదర్శి కరీముల్లా మాట్లాడుతూ 2000 సంవత్సరంలో విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు ధర్నాలు. జరిగాయి అన్నారు . దుగ్గిరాల మండలలో ఎమ్మార్వో కార్యాలయం వద్ద వామపక్షా. ల కార్యకర్తలు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు జరిపి మండలం నుంచి హైదరాబాద్ కి విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని వెళ్లిన సందర్భంగా అప్పుడున్న ప్రభుత్వం. లాటి చార్జీ చేసిందన్నారు. ఉద్యమకారుల పై దాడి చేసిన సందర్భంగా ముగ్గురు యువకులు బలయ్యారని అన్నారు . అప్పుడు జరిగిన ఉద్యమ కారణంగా రెండున్నర దశాబ్దాల పాటు కరెంటు చార్జీలను పెంచలేదని, రాష్ట్ర ప్రభుత్వం విడిపోయిన తదుపరి వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కరెంటు చార్జీలు పెంచిందని అదే బాటలో టిడిపి ప్రభుత్వం తిరిగి సర్దుబాటు చార్జీల పేరుతో పేదలపై భారం మోపుతూ స్మార్ట్ మీటర్లను, ఆదాని మీటర్లను రాష్ట్రంలో బిగించి పేద ప్రజలపై పెనుబారం మోపటానికి ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. పెంచిన భారాన్ని తగ్గించాలని ఉద్యమాల ద్వారా ఎదుర్కొంటుందని, మృతులకు ఘనంగా నివాళులర్పిస్తూ అదే ఉద్యమాన్ని తిరిగి కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వై. బ్రహ్మేశ్వర రావు , ఎం . నాగమల్లేశ్వరరావు, ఎన్ . యోగేశ్వరరావు, బి . అమ్మిరెడ్డి ,ఎస్. కె. కరీముల్లా, చలమయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్వాంటంమ్ కంప్యూటింగ్ పై శిక్షణ



**ప్రత్తిపాడు : మేజర్ న్యూస్ :**
వట్టిచెరుకూరు మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజనీరింగ్ కళాశాల లో విద్యార్థిలకు క్వాంటంమ్ కంప్యూటింగ్ పై ఇంటర్నల్ హ్యాకాథన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గురువారం జరిగిన ఈ శిక్షణ కార్యక్రమం లో పాల్గొన్న మలినేని విద్యా సంస్థ ల చైర్మన్ మలినేని పెరుమాళ్ళు మాట్లాడుతూ యువత బ్యవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని అత్యంత అదునాతన సాంకేతిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, ఈ అవకాశాన్ని విద్యార్థినిలు వినియోగించుకోవాలని అయన వారికి సూచించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ వెంకటేశ్వరావు మాట్లాడుతూ క్వాంటం కంప్యూటింగ్ వలన చాలా ఉపయోగాలు ఉన్నాయని వాటిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అయన విద్యార్థినిలకు తెలిపారు. బ్యవిష్యత్ సాంకేతికలకు సిద్ధం చేసి మలినేని మహిళా అవుతుందని, ఇంజనీర్లను టెక్నాలజీ రంగం లో ముందంజ లో నిలబెట్టే దిశలో నిరంతరం సాధన చేస్తున్నదని చెప్పారు. యుఎస్ఏలో క్వాంటం కంప్యూటింగ్ హవా ఇప్పుడే స్ట్రార్ట్ ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థిని సద్వినియోగం చేసుకోవాలని అయన విద్యార్థినిలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాసరావు, డీన్ పి రమేష్, అడిసిన్ఫోటెక్ వ్యవస్థా పకులు ఎస్ శ్రీనివాసరావు, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ జి రామస్వామి, ఇతర విభాగదిపతులు, అధ్యాపకులు, విద్యార్థిలు తదితరులు పాల్గొన్నారు.



# శివశక్తి బస్సు షెల్టర్ ను ప్రారంభించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవి

**వినుకొండ మేజర్ న్యూస్ :**
శివశక్తి లీలా & అంజన్ ఫౌండేషన్ సౌజన్యంతో వినుకొండ పురపాలక సంఘం పరిధిలోని నరసరావు పేట రోడ్డు షాపింగ్ కాంప్లెక్స్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన బస్సు షెల్టర్ ను ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు , ఆయన తనయుడు శివశక్తి ఫౌండేషన్ డైరెక్టర్ గోనుగుంట్ల హరీష్ – సత్య కృష్ణ దంపతులు కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా చీఫ్ విప్ జీవి ఆంజనేయులు మాట్లాడుతూ శివశక్తి ఫౌండేషన్ ప్రజలకు అందిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ప్రజల ప్రయోజనార్థం శివశక్తి ద్వారా బస్సు షెల్టర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఫౌండేషన్ డైరెక్టర్ హరీష్ మాట్లాడుతూ మా తల్లిదండ్రులు జీవి ఆంజనేయులు – లీలావతి స్థాపించిన శివశక్తి ఫౌండేషన్ ద్వారా 25 ఏళ్లగా ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు అందిస్తున్నారని, తల్లిదండ్రుల ఆశయ సాధనలో అదే బాటలో పయనిస్తూ తాము ఫౌండేషన్ ద్వారా ప్రజలకు నిరంతరం సేవలు అందిస్తూనే ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో జి డి సి సి బి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు , కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




జనం కోసమే
నేటి దినపత్రిక
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు.
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత
శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని
ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా
మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని
ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం..

టి.బాలు
బ్రాంచ్ మేనేజర్,
సెల్: 9440747307

ఎన్.లక్ష్మీనారాయణ
రీజనల్ మేనేజర్
సెల్: 6301107116

విలేఖరులు కావలెను..

వినుకొండ : శావల్యాపురం, నూజెండ్ల
నరసరావుపేట : రొంపిచర్ల, నరసరావుపేట రూరల్
పెదకూరపాడు : బెల్లంకొండ, క్రోసూరు, అచ్చంపేట, అమరావతి
సత్తెనపల్లి : నకరికల్లు
తెనాలి : తెనాలి రూరల్, కొల్లిపర
ప్రత్తిపాడు : పెదనందిపాడు, కాకుమాను, వట్టిచెరుకూరు
మంగళగిరి : తాడేపల్లి, మంగళగిరి

## మంత్రి నారా లోకేష్ సొంత నిధులు
# రూ.8.50లక్షలతో ఆంధ్రరత్న ఎత్తిపోతలకు మరమ్మతులు

- మోటార్లను స్విచ్ ఆన్ చేసి నీటిని విడుదల చేసిన నేతలు
- హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి నారా లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపిన రైతులు, స్థానిక ప్రజలు

**మంగళగిరి,మేజర్ న్యూస్ :**
మంత్రి నారా లోకేష్ సొంత నిధులతో తాడేపల్లి మండలం కుంచనపల్లి గ్రామంలో ఉన్న ఆంధ్రరత్న ఎత్తిపోతల పథకంకు మరమ్మతులు చేయించారు. సుమారు రూ. 8 లక్షల 50 వేలతో తుప్పుపట్టిన 150 హెచ్‌పీ మోటార్లకు మరమ్మతులు చేయించారు. మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో స్థానిక కూటమి నాయకులు గురువారం నూతన మోటార్లను స్విచ్ ఆన్ చేసి సాగునీటిని విడుదల చేశారు. దీనితో రైతులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి నారా లోకేష్‌కు ధన్యవాదములు తెలియజేశారు. ఈ సందర్భంగా మంగళగిరి నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ మాట్లాడుతూ మోటార్లకు మరమ్మతులు చేయడంతో కుంచనపల్లి, ప్రాతూరు, గుండిమెడ, చిర్రావూరు గ్రామాల్లోని 3700 ఎకరాలకు సమృద్ధిగా సాగునీరు అందుతుందన్నారు. 2 వేల మంది రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఎత్తిపోతల పథకం స్కీం యొక్క సమస్యను రైతులు, స్థానిక నాయకులు మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన రైతుల సమస్యను దృష్టిలో పెట్టుకొని వెంటనే ప్రభుత్వంతో సంబంధం లేకుండా లక్షల విలువైన సొంత నిధులతో మరమ్మతులు చేయించడంతో గొప్ప విషయమన్నారు. ఎన్నికలలో ఇచ్చిన అన్ని హామీలను మంత్రి నారా లోకేష్ అమలు చేస్తూ దేశంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా మంగళగిరిని అభివృద్ధి చేస్తున్నారని పేర్కొన్నారు. కుల, మతాలు, పార్టీలకు అతీతంగా నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కరానికి మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నట్లు చెప్పారు. గత పాలకులు తుప్పుపట్టిన పైపులను కూడా మార్చలేకపోయారని ఆరోపించారు.





అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలబడి ఆదుకుంటుందన్నారు. ఇచ్చిన హామీలకు అనుగుణంగా సూపర్ సిక్స్ పథకాలు విజయవంతంగా అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు అధ్యక్షులు దాసరి కృష్ణ, జనసేన మండల పార్టీ అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు, జనసేన మండల ప్రధాన కార్యదర్శి లాల్ చంద్, నీటి సంఘం అధ్యక్షురాలు మెడూరి ధనలక్ష్మి, గ్రామ పార్టీ అధ్యక్షులు, గ్రామ ప్రధాన కార్యదర్శులు, రైతులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# హ్యాకథాన్ పోటీలకు ఆర్.వి.ఆర్ & జె.సి. విద్యార్థులు

**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :**
ప్రపంచ దేశాలను ఆకర్షించేలా "అమరావతి క్వాంటమ్ వ్యాలీ " నిర్మాణానికి విద్యార్థులు అద్భుత సాంకేతిక ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టి, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షిస్తున్న "ఆవిష్కరణ ఆంధ్ర" విజన్‌ను విజయవంతం చేయాలని ప్రముఖ సాంకేతిక నిపుణులు ప్రొఫసర్ డా. కె. శ్రీనివాస్ పేర్కొన్నారు. క్వాంటమ్ టెక్నాలజీలకు ప్రపంచ కేంద్రంగా అమరావతిని మార్చాలనే లక్ష్యంతో ఏ.పి ప్రభుత్వం bఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న "అమరావతి క్వాంటమ్ వ్యాలీ హ్యాకథాన్" పోటీలకు విద్యార్థులను సిద్ధం చేయడానికి, కళాశాలలో నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు క్వాంటమ్ కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, బ్లాక్‌చెయిన్ వంటి సాంకేతిక విభాగాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. సి.ఎం చంద్రబాబు నేతృత్వంలో "అమరావతి క్వాంటమ్ వ్యాలీ" భారతదేశ ఇన్నోవేషన్ శక్తిని ప్రపంచానికి పరిచయం చేసే ప్రధాన వేదిక కానుందని కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీ మోహన్, డా. జగదీష్ కె. మద్దినేని ఒక ప్రకటన ద్వారా అభివర్ణించారు. ఇలాంటి సాంకేతిక పోటీలు విద్యార్థుల సమస్య పరిష్కార నైపుణ్యాలను, ఆవిష్కరణాత్మక ఆలోచనలను పెంపొందించేందుకు దోహదపడతాయని కళాశాల సెక్రటరీ & కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, కళాశాల ట్రెజరర్ డా. కొండబోలు కృష్ణ ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్, కళాశాల అకడమిక్ అండ్ ఆర్ & డి డైరెక్టర్ డా. కె. రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ & అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్. వి. శ్రీనివాస రావు, కళాశాల సి. ఎస్. బి. ఎస్ విభాగాధిపతి డా. ఏ. శ్రీనగేష్, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారం కోసం రేపు చీఫ్ విప్ జీవీ ప్రజాదర్బార్

**వినుకొండ మేజర్ న్యూస్ :**
వినుకొండ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికై శుక్రవారం ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయంలో 'ప్రజాదర్బార్' నిర్వహిస్తున్నట్లు కార్యాలయ వర్గాలు గురువారం ఒక ప్రకటనలో తెలిపాయి. ప్రజా దర్బార్ కు ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ముఖ్య అతిధులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని వెల్లడించారు. ఈ సందర్భంగా సమస్యలు ఉన్నవారు నేరుగా చీఫ్ విప్ జీవీని కలసి సమస్యలు వివరించవచ్చని ఆయన కార్యాలయం ప్రతినిధులు సూచించారు. వినుకొండ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని 5మండలాల నుంచి ప్రజలు ప్రజాదర్బార్‌కు తరలివచ్చి ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరి వద్ద విజ్ఞాపన పత్రాలు చీఫ్ విప్ జీవి స్వయంగా స్వీకరించి సాధ్యమైనంత మేరకు తక్షణమే పరిష్కారాలు చూపిస్తారని పేర్కొన్నారు. మిగిలిన వాటికి వినతుల ద్వారా వచ్చే సమస్యలు ఇక్కడి నుంచే విభాగాల వారీగా విభజించి సంబంధిత శాఖలకు పంపి పరిష్కారానికి కృషి చేస్తారన్నారు.




# యర్రబాలెం సొసైటీ ఛైర్మన్ గా బత్తినేని అంజయ్య బాధ్యతల స్వీకరణ

**మంగళగిరి, మేజర్ న్యూస్ :**
మంగళగిరి – తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన చైర్మన్ గా బత్తినేని అంజయ్య బాధ్యతలు చేపట్టారు. సొసైటీ సెక్రటరీ శ్రీకాంత్ అధ్యక్షతన గురువారం జరిగిన కార్యక్రమంలో జనసేన నాయకులు బత్తినేని అంజయ్య సొసైటీ ఛైర్మన్ గా, కృష్ణాయపాలెంకు చెందిన ఆవల శ్రీనివాసరావు డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేశారు. రైతుల సంక్షేమానికి, సొసైటీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని సొసైటీ ఛైర్మన్ బత్తినేని అంజయ్య తెలిపారు. తన పదవీ నియామకానికి సహకరించిన నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్, నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి, ఏపీ ఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు కు కృతజ్ఞతలు తెలిపారు. సొసైటీ ఛైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన బత్తినేని అంజయ్య కు, డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆవల శ్రీనివాసరావు కు పలువురు కూటమి నేతలు శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆకుల ఉమామహేశ్వరరావు, నీలం అంకారావు, ఆవల కిరణ్, ఆకుల పానకాలరావు, ఫిరోజ్ ఖాన్, కర్నాటి సత్యనారాయణ, చింతా జగన్మోహనరావు, జనసేన పార్టీ నాయకులు వాసా శ్రీనివాసరావు, సామల నాగేశ్వరరావు, లేళ్ల సాయి నందన్, కాపరౌతు సుందరయ్య, కోలా సౌభాగ్యరాజు తదితరులు పాల్గొన్నారు.

